క్లుప్తంగా

22 మందికి గురుకుల సీట్లు

దుగ్గొండి: మండలంలోని రేకంపల్లి గ్రామంలోని లిటిల్ ఫ్లవర్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన 22 మంది విద్యార్థులకు తెలంగాణ గురుకుల పాఠశాలల్లో సీట్లు వచ్చాయని ప్రిన్సిపాల్ గట్టికొప్పుల విజేందర్ తెలిపారు. పాఠశాల ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 4వ తరగతికి చెందిన విద్యార్థులు గురుకుల్ సెట్‌లో ప్రతిభ చాటి 5వ తరగతిలో గురుకుల పాఠశాలలో సీటు సాధించారని తెలిపారు. తొలుత విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు ఉపాధ్యాయులు జీవన్, సుధాకర్, విష్ణు, రాధిక, అనిత, ప్రవళిక, శ్రావణ్, కొంరయ్య అభినందించారు.

పీఏసీఎస్ చైర్మన్‌కు మాతృ వియోగం

దుగ్గొండి : మండలంలోని మందపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ గుడిపెల్లి శ్రీనివాసరెడ్డి తల్లి సరోజన (65) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందింది. ఆమె మృతదేహానికి ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్, సొసైటీ వైస్ చైర్మన్ సింగతి కార్తీక్, డైరెక్టర్లు, సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించారు.

నివాళి



ఖానాపురం : మండలంలోని కొత్తూరుకు చెందిన యాకూబ్, లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందగా వారి మృతదేహానికి ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించారు. యాకూబ్ మృతి నేపథ్యంలో బాధిత కుటుంబానికి గుంజేడు ముసలమ్మ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రూ.10 వేల సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో నాయకులు నర్సయ్య, సదర్‌లాల్, వెంకటేశ్వర్లు, బాలునాయక్, ఉపేందర్, కుమారస్వామి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



నర్సంపేట : పట్టణానికి చెందిన రామగోని వెంకటేశ్వర్లు గౌడ్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం పరామర్శించారు. తొలుత వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, కౌన్సిలర్ ములుకల వినోద సాంబయ్య, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ రవికుమార్, తదితరులున్నారు.

ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలి

గంగారం : భారతీయ విప్లవోద్యమాన్ని మలుపు తిప్పిన సీపీఐ (ఎంఎల్) ఏర్పడి 55వ సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఏప్రిల్ 22న గ్రామగ్రామాన పార్టీ జెండాలు ఆవిష్కరించాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) గంగారం, కొత్తగూడ మండలాల కార్యదర్శి పూనెం ప్రభాకర్ అన్నారు. గంగారం మండలంలోని పందెం గ్రామంలో ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గొంది శ్రీను, పూనం వెంకటయ్య, ఖాయం సమ్మయ్య, బూర్క ప్రభాకర్, బచ్చల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను జయప్రదం చేయాలి



తొర్రూరు: ఈనెల 24న హనుమకొండ జిల్లా పరిధిలోని మడికొండలో నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగా సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమా రాజశేఖర్ కోరారు. ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సరేందర్ రెడ్డి, నాయకులు శంకర్, కుశాల్, అనిల్, సురేష్, మనోహర్, రాంబాబు, నవీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వరుడి విగ్రహ ప్రతిష్ఠాపన

పర్వతగిరి : మండల కేంద్రంలో నిర్మించిన ఆలయంలో గౌడ కులస్తులు ఆదివారం కంఠ మహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. కంఠమహేశ్వరస్వామి సమేత సురమాంబ, వనం ఎల్లమ్మ, వనం మైసమ్మ విగ్రహాలను పూజారులు ప్రతిష్ఠించారు. అనంతరం విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ కులస్తులు, మహిళలు కనుల పండువగా కంఠమహేశ్వరుడిని పూజించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ కులస్తులు ఎమ్మెల్యేకు తాటి ముంజలు అందించి స్వాగతం పలికి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. గౌడ కులస్తులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గౌడ కులస్తులకు, గీత కార్మికులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కంఠమహేశ్వరస్వామి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తీగల వీరస్వామి, గౌడ సంఘం అధ్యక్షుడు పుల్లూరి సారయ్య, గౌరవ అధ్యక్షులు రంగు జనార్దన్, రంగు కుమార్, ఉపాధ్యక్షుడు రంగు కుమారస్వామి, దయాకర్, శ్రావణ్, వడ్డీ వెంకన్న, చిర్ర శేఖర్, రంజిత్, కుమార్ పాల్గొన్నారు.



ఆలయంలో పూజ చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు



విగ్రహ ప్రతిష్ఠాపనలో గౌడ కులస్తులు



ఆలయంలో పూజ చేస్తున్న మహిళలు

నేలకూలిన సూచిక బోర్డులు



గాంధీనగర్-తీగరాజుపల్లి సమీపంలో నేలకూలిన సూచిక బోర్డు

సంగెం : ప్రభుత్వ, అధికారుల నిర్లక్ష్యం ప్రయాణికులకు ప్రాణసంకటంగా పరిణమించింది. రోడ్డు ప్రమాదాలను నివారించే దిశగా వాహన చోదకులకు దారిలోని మూలమలుపు, లోలెవల్ కాజ్‌వే, ఇరుకైన వంతెన, పాఠశాలలు తెలిపేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం పరిపాటి. ఇదిలా ఉండగా మండలంలోని గుంటూరుపల్లి, కాపుల కనిపర్తి, గవిచర్ల, తీగరాజుపల్లి, చింతలపల్లి, సంగెం, తీగరాజుపల్లి తదితర గ్రామాల మీదుగా ప్రయాణించే ఆర్ అండ్ బీ రోడ్డు వెంట ఉన్న పలు సూచిక బోర్డులు నేలకూలాయి. ఆర్ అండ్ బీ రోడ్ల వెంట ఉన్న పలు సూచిక బోర్డులకు గుర్తు తెలియని వాహనాలు తగిలి ఒరిగిపోయి ఏడాది గడుస్తున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకున్న దాఖలాల్లేవు. ఈ క్రమంలో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అంతేకాకుండా ఆర్ అండ్ బీ రోడ్ల వెంట పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి బీటీ రోడ్డు వరకు రావడంతో దారి ఇరుకుగా మారింది. ఈ క్రమంలో ఎదురుగా వచ్చే భారీ వాహనాలు కనపడక ప్రమాదాల బారిన పడుతున్న పరిస్థితి నెలకొంది. ఆటోలు, ద్విచక్ర వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం, అధికారులు ఎప్పటికపుడు స్పందించి రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు తొలగించడంతోపాటు సూచిక బోర్డులను సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.



మండల కేంద్రంలోని సంఘమేశ్వరాలయ సమీపంలో నెలకొరిగిన సూచిక బోర్డు

సూచిక బోర్డులను సరిచేయిస్తాం

రోడ్డు వెంట కొన్ని చోట్ల సూచిక బోర్డులు పడిపోయాయి. వాటిని సరిచేయిస్తాం. యథాస్థానంలో ఏర్పాటు చేయిస్తాం. రోడ్డు మీదకు వచ్చిన పిచ్చిమొక్కలను తొలగింపజేసి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడతాము.

-సుమలత, డీఈ, ఆర్ అండ్ బీ

కాంగ్రెస్ పాలనలో దళితుల అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న దయాకర్

- టీపీసీసీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ దయాకర్

గీసుకొండ : కాంగ్రెస్ పాలనలోనే దళితులకు ప్రాధాన్యం లభిస్తోందని టీపీసీసీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గాదె దయాకర్ తెలిపారు. మండలంలోని కోనాయమాకులలో ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ దుపాకి సంతోశ్‌కుమార్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశానికి దయాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గడచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దళితులు తీవ్ర అన్యాయానికి, వివక్షకు గురయ్యారని చెప్పారు. మళ్లీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దళితుల సంక్షేమానికి, అభివృద్ధికి బాటలు పడుతున్నాయని తెలిపారు. కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా దళితులు పాటుపడాలని ఆకాంక్షించారు. బీజేపీ, బీఆర్ఎస్ దళితుల పట్ల విషం చిమ్ముతున్నాయని చెప్పారు. వరంగల్ ఎంపీగా కడియం కావ్యను గెలిపించుకోవాల్సిన బాధ్యత దళితులపైనా ఉందన్నారు. రేపు (ఈనెల 23న) కోనాయమాకులలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో ఉదయం 9 గంటలకు తలపెట్టిన పరకాల నియోజకవర్గ స్థాయి దళితుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని కోరారు. సభలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, వరంగల్ ఎంపీ అభ్యర్థి కావ్య ప్రసంగిస్తారని చెప్పారు. సమావేశంలో పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, మాజీ ఎంపీపీ జన్ను మల్లయ్య, నాయకులు కేదాసి మోహన్, నాగారపు స్వామి, గొర్రె రాజు, వల్లెం సుధాకర్, పాలెపాక శ్రీనివాస్, కొమ్ము శ్రీకాంత్, నమిండ్ల క్లిమెంట్, ల్యాదెల్ల చిన్ని, కృష్ణంరాజు, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

భారీగా నల్లబెల్లం, పటిక పట్టివేత



నెక్కొండ : మండల కేంద్రంలో అక్రమంగా తరలుతున్న నల్లబెల్లం, పటిక స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లాకు చెందిన భూక్య సోమ్లా మహారాష్ట్రలోని బలార్షా నుంచి రైల్వే మార్గంలో 75 కిలోల నల్లబెల్లం, 10 కిలోల పటికను తీసుకుని రైలులో వచ్చి స్థానిక రైల్వేస్టేషన్‌లో దిగి వెళ్తుండగా పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకుని నల్లబెల్లం, పటికను స్వాధీనం చేసుకున్నారు. నల్లబెల్లం, పటిక విలువ సుమారు రూ.31,500 విలువ ఉంటుందని, కేసు నమోదు చేశామని ఎస్సై వెల్లడించారు.

ఆర్థికసాయం



వర్ధన్నపేట : మండలంలోని నల్లబెల్లికి చెందిన బిసుపాక శాంత-బాబు దంపతుల కూతురు స్వాతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు సేవానిధి మైత్రి బృందం ఆధ్వర్యంలో ఆదివారం రూ.5,,116 సాయం అందజేశారు. తొలుత స్వాతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మిత్ర బృందం సభ్యులు గోలి కొమురయ్య, ముత్యం సంపత్, గజ్జల శ్రీనివాస్, చిరునోముల కృష్ణమూర్తి, ఆరెల్లి శ్రీనివాస్, బిర్రు యాకయ్య, మంజుల, ఆశవర్కర్ పూలమ్మ, బిర్రు గోపాల్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా కడియం కావ్య గెలుపే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటయ్య

వర్ధన్నపేట : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా వరంగల్ స్థానానికి బరిలో నిలిచిన కడియం కావ్య గెలుపే లక్ష్యంగా పని చేయాలని శ్రేణులకు ఆ పార్టీ అనుబంధ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య కోరారు. పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 24న కావ్య నామినేషన్ దాఖలు చేస్తారని, సీఎం రేవంత్‌రెడ్డి హాజరౌతారని తెలిపారు. కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. కాంగ్రెస్ హయాంలోనే సుపరిపాలన సాధ్యమన్నారు. మతోన్మాద పార్టీల వల్ల దేశం నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. బడుగుల సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు. సమావేశంలో నాయకులు కందిక ఎల్లస్వామి, మల్లెపాక సమ్మయ్య, చెరుపెల్లి బాబు, దుబ్బ ఎల్లయ్య, బొడ్డు యాదగిరి పాల్గొన్నారు.

బీజేపీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

- ఆర్ఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుమార్



మాట్లాడుతున్న వల్లందాసు కుమార్

వర్ధన్నపేట : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్ఎస్పీ) రాష్ట్ర కమిటీ సభ్యుడు వల్లందాసు కుమార్ బహుజనులను కోరారు. పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల గడచినా బహుజనులు అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆందోళన వెలిబుచ్చారు. మూడోసారి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని చెబుతున్న బీజేపీకి దళిత బహుజనులు గుణపాఠం చెప్పాలన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాలకు హక్కులు కల్పించారని తెలిపారు. బీజేపీ మను ధర్మ శాస్త్రాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తోందని చెప్పారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత బహుజనులపైనే ఉందన్నారు. సమావేశంలో నాయకులు మల్లెపాక చంద్రమౌళి, దుబ్బర సురేందర్, శేషునాథ్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో అరూరి రమేశ్‌ను గెలిపించాలి



ప్రచారం చేస్తున్న డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి

గీసుకొండ : వరంగల్ ఎంపీగా బీజేపీ తరఫున బరిలో నిలిచిన అరూరి రమేశ్‌ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి కోరారు. ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌చందర్‌రెడ్డి మాట్లాడారు. బీజేపీతో ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని చెప్పారు. అరూరి రమేశ్‌ను గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆ పార్టీ పరకాల అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, నాయకులు పాకనాటి శ్రీకాంత్, కత్తి వెంకటేశ్వర్లు, కోట అనిల్, కర్ణకంటి రఘు, గోపీ, రజిత, హేమలత, వాసు, అభినవ్, రేవంత్, సరిత తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను వినియోగించుకోండి



మాట్లాడుతున్న ఏఎస్సై సీతారాములు

సంగెం : మండల కేంద్రంలో మార్గం స్వచ్ఛంద సేవా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత వేసవి శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని విద్యార్థులకు ఏఎస్సై సీతారాములు సూచించారు. 9వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై సీతారాములు హాజరై మాట్లాడారు. పదో తరగతిలో 10 జీపీఏ సాధించాలనే లక్ష్యంతో ఉన్న విద్యార్థులకు వేసవి తరగతులు ఉపయోగపడతాయని చెప్పారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాంకాల యాదగిరి, సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బొజ్జ సురేశ్, సింగారపు బాబు, కానిస్టేబుల్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

నర్సంపేట : పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోతు కవితతో కలిసి నేడు (సోమవారం) నర్సంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలతో సన్నాహక సమావేశాలు నిర్వహించనున్నట్లు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. పట్టణంలో మీడియాతో ఆదివారం ఆయన మాట్లాడారు. పట్టణంలోని ఎంఏఆర్ ఫంక్షన్ హాలులో ఉదయం 10 గంటలకు నర్సంపేట పట్టణ, మండల నాయకుల, మధ్యాహ్నం 12 గంటలకు నర్సంపేటలోని జీఆర్ గార్డెన్స్‌లో చెన్నారావుపేట మండల నాయకులు, నెక్కొండలోని మహేశ్వర గార్డెన్స్‌లో మధ్యాహ్నం 3 గంటలకు సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశాలకు ఆయా మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, క్లస్టర్ బాధ్యులు, మండల, గ్రామ కమిటీ బాధ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

ఎన్నికల్లో సుధీర్‌కుమార్‌కు ఓటేయండి



మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి : బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచించారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటింగ్ పెరిగిందన్నారు. ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేసే దిశగా కాంగ్రెస్ పార్టీకి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని సూచించారు. సమావేశంలో మండల ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జక్కుల వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎండీ నయీం, చెవ్వ కాశీనాథం, ముత్తడి సాగర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

- రూ.17,310 విలువైన మద్యం స్వాధీనం

ఆత్మకూరు: అక్రమ మద్యం దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. స్థానిక ఎస్సై రాకేష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఎండీ.అమ్జద్‌పాషా, బండి సాంబయ్య బెల్ట్‌షాపు నడుపుతున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. ఇద్దరి నుంచి రూ.17,310 విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బలరాంనాయక్ గెలుపే ధ్యేయం

గూడూరు: పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండలంలోని భూపతిపేట, కోబల్‌తండా, చిన్న ఎల్లాపురం గ్రామాలలో ఆదివారం ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా 200 మంది బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసిన ఘనత సీఎంకు దక్కిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకువస్తారని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ మాటలు గుర్తించిన ప్రజలు గత ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టబెట్టి, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి వెంకన్నయాదవ్, జిల్లా నాయకులు మాధవపెద్ది రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, బీరం శ్రీపాల్‌రెడ్డి, కోమాండ్ల రమణారెడ్డి, వాంకుడోతు కొమ్మాలునాయక్, చంటి స్వామి పాల్గొన్నారు.

వీధికుక్కల స్వైర విహారం

ఖిలా వరంగల్: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 33వ డివిజన్ పెరకవాడలో వీధికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. రోడ్లపై గుంపులుగా సంచరిస్తూ వృద్ధులను, చిన్నారులను, మహిళలను బెంబేలెత్తిస్తున్నాయి. ఈ క్రమంలో చేతిలో కర్రలేనిది ప్రజలు ఇంటిలో నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేదని స్థానికులు వాపోతున్నారు. వాహనదారులు, బాటసారులపై పగలు, రాత్రి అనే తేడా లేకుండా దాడులకు తెగబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా బల్దియా అధికారులు స్పందించి వీధికుక్కల బెడదను అరికట్టాలని బీజేపీ నేత ముత్తినేని శ్రీనివాస్ కోరారు.

అవగాహనతోనే వ్యాధుల నివారణ

గూడూరు: ఎండాకాలం నేపథ్యంలో వాతావరణంలో వచ్చే మార్పులతో సంభవించే వ్యాధులను ఎలా అరికటాలనే విషయమై మహిళలు అవగాహన కలిగి ఉండాలని వరంగల్‌కు చెందిన ఎంజీఎం ఆస్పత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ప్రియదర్శిణి, మహబూబాబాబాద్ ఏరియా ఆస్పత్రి జనరల్ సర్జన్ డాక్టర్ రవీందర్ చౌకిదార్ తెలిపారు. మండలంలోని కొల్లాపురం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వరంగల్ కళాశాల బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు జాతీయ సేవ పథకం కింద చేపట్టిన ప్రత్యేక శిబిరం ఆదివారం నాటికి 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామంలో విద్యార్థులు తొలుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ భార్గవి, డాక్టర్ అర్చన, పీవోఏలు వరలక్ష్మి, శ్రీలత పాల్గొన్నారు.

కమ్యూనిజంతోనే ప్రజలకు న్యాయం



తొర్రూరు: కమ్యూనిజంతోనే సామాన్యులకు న్యాయం చేకూరుతుందని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వీరన్న మాట్లాడారు. లెనిన్ జన్మదినాన్ని పురస్కరించుకొని 1969 ఏప్రిల్ 22న సీపీఐ (ఎంఎల్) ఏర్పండిదని తెలిపారు. ఆవిర్భావ వేడుకలు గ్రామగ్రామాన నిర్వహించాలని పేర్కొన్నారు. 75 ఏళ్ల నుంచి దేశాన్ని పరిపాలిస్తున్న పాలకవర్గ పార్టీలు ప్రజల కనీస అవసరాలను తీర్చడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. కార్యక్రమంలో నాయకులు చింత నవీన్, గుగులోత్ పూల్‌సింగ్, వెంకటయ్య, యాకయ్య, బిక్షం, అబ్బయ్య పాల్గొన్నారు.